క్లుప్తంగా

లౌడ్ స్పీకర్ వితరణ



ఎస్సై కృష్ణప్రసాద్‌కు లౌడ్ స్పీకర్‌ను అందజేస్తున్న మిశ్రో

ఎల్.ఎన్.పేట: సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్‌కు ఎల్.ఎన్.పేట మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంకె మిశ్రో లౌడ్ స్పీకర్ వితరణగా ఇచ్చారు. ఎస్సై కె.కృష్ణప్రసాద్‌కు ఆదివారం లౌడ్ స్పీకర్ అందజేశారు. స్పీకర్, మౌత్ పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మిశ్రోను ఎస్సై, పోలీస్ సిబ్బంది అభినందించారు.

వాలీబాల్ టోర్నీ విజేత పాలకొండ



పాలకొండ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

సారవకోట: మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతగా మన్యం జిల్లాలోని పాలకొండ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చాపరాయిగూడ జట్టుపై పాలకొండ జట్టు విజయం సాధించింది. విన్నర్ జట్టుకు బహుమతిగా రూ.10 వేల నగదు, రన్నర్ జట్టుకు బహుమతిగా రూ.5 వేల నగదు, ట్రోఫీలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాబ యోగేశ్వరరావు, సారవకోట వైస్ సర్పంచ్ మండాకురిటి రామారావు, స్థానికులు ఎస్.శ్రీనివాసరావు, కె.సూర్యం అందజేశారు.

ఆశాజనకంగా గోగు పంట



చింతలపేటలో సాగు చేస్తున్న గోగు పంట

ఆమదాలవలస రూరల్: మండలంలో అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట, చింతలపేట, నెల్లిపర్తి, వెదుళ్లవలస గ్రామాల్లో ప్రత్యామ్నాయ పంట కింద సాగు చేస్తున్న గోగు (జనుము) కళకళలాడుతుంది. మండలంలో సుమారు 200 ఎకరాల్లో గోగు పంటను రైతులు సాగు చేస్తున్నారు. గోగు పంటకు కొన్నేళ్లు విరామం ఇచ్చిన రైతులు ఈ పంటపై దృష్టి సారించి ఆదాయ మార్గం వైపు పయనిస్తున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్



ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీడీ శాంతిశ్రీ

పోలాకి: మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.శాంతిశ్రీ ఆదివారం మబగాంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఆర్‌డీఏ పీడీగా జిల్లాలో పనిచేసిన అనుభవంతో క్షేత్రస్థాయిలో స్త్రీ, శిశుసంక్షేమానికి కృషి చేయాలని పీడీకి ఎమ్మెల్యే కృష్ణదాస్ సూచించారు.

ముషిడిగట్టు సర్పంచ్ మృతి



దుల్ల కన్నతల్లి (ఫైల్)

నరసన్నపేట: మండలంలోని ముషిడిగట్టు సర్పంచ్ దుల్ల కన్నతల్లి (54) అనారోగ్యంతో ఆదివారం వేకువజామున మృతి చెందారు. గతంలో పదేళ్ల సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన కన్నతల్లి ఇప్పుడు మూడో పర్యాయం ఎన్నికై పంచాయతీకి సేవలు అందిస్తున్నారు. ముషిడిగట్టు పంచాయతీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. కన్నతల్లి భర్త దుల్ల రమణ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు. వీరికి కుమార్తె రేవతి, కుమారుడు రామకిరణ్ ఉన్నారు. సర్పంచ్ మృతి పట్ల నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు యాబాజి రమేష్, ఉర్లాం, లుకలాం, నరసన్నపేట సర్పంచ్‌లు పోలాకి నర్సింహమూర్తి, ఎస్.తవిటినాయుడు(శ్రీను), బూరల్లి శంకర్, సచివాలయాల మండల కన్వీనర్ సురంగి నర్సింగరావు, పార్టీ నాయకుడు చింతల వెంకటరమణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రానున్న ఎన్నికల్లో..
వైఎస్సార్‌సీపీదే విజయం



పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
- సారవకోటలో పార్టీ కార్యాలయం ప్రారంభం
- భారీగా కార్లతో ర్యాలీ

సారవకోట: రానున్న సార్వత్రిక ఎన్నికలల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయం నుంచి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా కార్లతో ఎమ్మెల్యే కృష్ణదాస్‌తోపాటు ర్యాలీగా మండల కేంద్రానికి చేరారు. సారవకోట మండలంలోని నలుమూల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన పద్మప్రియ, ధర్మాన రామదాసు, రామలింగం నాయుడు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జలుమూరు ఎంపీపీ వాన గోపి, సారవకోట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీలు ఎడ్ల అసిరయ్య, గుణుపురం రామారావు, సర్పంచ్‌లు శంకరబాబు, బాడాన కృష్ణారావు, సాధు సతీష్, కొండాల బాబూరావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, ముద్దాడ బైరాగినాయుడు, కనుసు సీతారాం, రాజాపు అప్పన్న, చంద్రభూషణ గుప్తా, యాళ్ల శ్యామసుందరరావు, రొక్కం శ్రీనివాసరావు, పొన్నాన మోహన్‌రావు, పల్లి కృష్ణారావు, పారశెల్లి తేజేశ్వరరావు, రావాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం



నృత్య ప్రదర్శన, శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామంలోని ఓం శాంతి త్రిలోక్ భవన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక, నృత్యప్రదర్శనలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ తులాభారం చేశారు. శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు ఓం శాంతి బ్రహ్మకుమారీలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని, ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ప్రతీ ఏడాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గార, కొసమాల, వసుంధర తదితర గ్రామాల నుంచి 300 మంది హాజరవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఓంశాంతి బ్రహ్మకుమారీలు సుధారాణి, మోహిణి, వనజ, రాజ్యలక్ష్మి, పద్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు పెద్దింటి ఆనందరావు

పాతపట్నం: శ్రీకాకుళం పట్టణానికి చెందిన శ్రీశ్రీ ఫౌండేషన్ వారు ఆదివారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంతో పాతపట్నం విక్టరీ పాఠశాల ఉపాధ్యాయుడు పెద్దింటి ఆనందరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్రీకాకుళం డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం అవార్డును అందుకున్నారు.

ఈ అవార్డులను అందజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఉత్తమ ఉపాధ్యాయుడు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు కమిటీ ఏర్పాటు



సమావేశంలో పాల్గొన్న కొత్తవీధి, నాయుడు వీధి వాసులు

నరసన్నపేట: స్థానిక కొత్తవీధి, నాయుడు వీధుల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆదివారం కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నవరాత్రుల ఏర్పాట్లపై సమీక్షించారు. విశ్రాంత ఆర్డీఓ పీరు ఎర్రయ్య అధ్యక్షతన కమిటీ ఏర్పాటైంది. 9 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సినీ నటుడు ప్రభాస్ శ్రీను ఈ సారి కూడా ఉత్సవాల్లో పాల్గొంటారని ఎర్రయ్య తెలిపారు. గడిచిన 27 ఏళ్లుగా వైభవంగా వినాయక నవరాత్రులు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న నవరాత్రుల్లో ఈ రెండు వీధులకు చెందినవారు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వార్డు సభ్యుడు బీఎల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట



సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. వివిధ అవసరాల కోసం ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామాలలోనే అన్ని ప్రభుత్వ కార్యాక్రమాలు చేపట్టేందుకు సచివాలయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వరుదు నాగేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ శంకరబాబు, ఎంపీటీసీ సభ్యుడు గుణుపురం రామారావు, పంచాయతీ కార్యదర్శి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

6న తాళ్లపాక స్వామీజీ ప్రవచనాలు

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 6వ తేదీ ఉదయం 9 నుంచి అన్నమయ్య 12వ తరం వారసుడు తాళ్లపాక స్వామీజీ (తిరుపతి) ప్రవచనాలు ఉంటాయని వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ వారణాశి సంతోషి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నరసన్నపేటలో వివిధ భక్తి కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు డీఎల్‌పురంలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట: మండలంలోని ధర్మలక్ష్మీపురం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ రేణుక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

నేడు స్పీకర్ పర్యటన

ఆమదాలవలస రూరల్: మండలంలో కలివరం గ్రామ పంచాయతీ పరిధిలో గల కలివరం, తమ్మయ్యపేట గ్రామాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిల కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన వెలువడింది. ముద్దాడపేట, ఫీర్‌సాహెబ్‌పేట గ్రామాల్లో ఇంటింటికీ తాగునీటి కుళాయిల కార్యక్రమాలను ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. మండలంలోని బెలమాం, లొద్దలపేట గ్రామాల్లో మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

జోరుగా వన్యప్రాణుల వేట!

సరుబుజ్జిలి: పాలకొండ అటవీసెక్షన్ పరిధిలోని వెన్నెలవలస, జంబాడ, మసానపుట్టి, అనంతగిరి, అడ్డూరిపేట, జంగాలపేట అటవీ ప్రాంతాల్లో ప్రతీ రోజు రాత్రి వేళల్లో వన్యప్రాణుల వేట సాగిస్తున్నట్లు సమాచారం. అర్ధ రాత్రి సమయంలో పెద్ద, పెద్ద శబ్ధాలు అటవీ ప్రాంతం నుంచి వినిపిస్తున్నట్లు పలువురు తెలిపారు. అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు ఇష్టారాజ్యగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

షెడ్ నిర్మాణానికి భూమిపూజ



షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సూర్యనారాయణ

కొత్తూరు: మండలంలోని ఓండ్రుజ్వాల గ్రామంలో శ్మశాన వాటిక వద్ద రూ.5 లక్షలతో షెడ్ నిర్మాణం పనులు చేపట్టామని పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో షెడ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు, గంధవరపు నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వరహాలింగం, సత్యం, అవలింగి తాతయ్య, మురళీధర్, జన్ని చిన్నోడు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



● ఇంజాద్రమ్మ తల్లికి చల్లదనం

వర్షాలు లేక పంట పొలాలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. కరుణించి వర్షాలు కురిపించాలని మెళియాపుట్టి మండలంలోని మర్రిపాడు–సి పంచాయతీ పరిధి జలకలింగుపురం గ్రామస్తులు మెళియాపుట్టి సమీపంలోని కొండపైనున్న ఇంజాద్రమ్మ గ్రామదేవతకు ముర్రాటలు చెల్లించారు. గ్రామంలోని మహిళలు, రైతులంతా కలిసి ఆదివారం ఘటాలతో కొండపైకి వెళ్లి ఇంజాద్రమ్మ తల్లికి చల్లదనం చేశారు. గ్రామపెద్ద కొల్లి వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాలు పడాలని ఇంజాద్రమ్మ తల్లికి పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇలా చేయడంతో వర్షాలు పడి పంటలు సుభిక్షంగా పండుతాయని విశ్వసిస్తామన్నారు. దుక్క బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

– మెళియాపుట్టి

బాధ్యత మరింత పెరిగింది

- కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్



మాట్లాడుతున్న తులసీవరప్రసాద్

ఎల్.ఎన్.పేట (కొత్తూరు): వైఎస్సార్‌సీపీ తనపై బాధ్యతలు మరింత పెంచిందని కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్ అన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గంలో కోశాధికారిగా నియామితులైన లోతుగెడ్డకు కొత్తూరు మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గం స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయానికి, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌ని ముఖ్యమంత్రిని చేసేందుకు మనందరం ఇప్పటి నుంచే సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్న నవరత్నాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు మోసాన్ని ఓటర్లకు తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే మన జీవితాన్ని మనమే నాశనం చేసుకున్నట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి జగన్నాథం, సామల్ బాబు, హరికృష్ణ, తూత కృష్ణారావు, పారశెల్లి గణపతి, కరణం మాధవరావు, రెగేటి కన్నయ్యస్వామి, కోవిలాం సంజీవరావు, పాగిరి అర్జున్, లోతుగెడ్డ తాతబాబు, బోర శ్రీరాములు, గోగుల బుజ్జి, గోగుల చిట్టిబాబు, గోగుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడాలి



ఆధ్యాత్మిక ప్రవచనాలు చెబుతున్న శ్రీనివాసరావు, జ్యోతిస్వామి

పొందూరు: సనాతన హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు వై.శ్రీనివాసరావు, జ్యోతిస్వామి అన్నారు. మండలంలోని లైదాం శివానంద ధర్మక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన సత్సంగంలో పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. విదేశాల్లోను మన అలవాట్లను, సంప్రదాయాలను అలవర్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

పాతపట్నం: మద్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడటంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పాతపట్నం ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ తెలిపారు. ఆదివారం పాతపట్నం కేంద్రంలో వాహన తనిఖీలు చేస్తుండగా.. మద్యం అక్రమ రవాణా చేస్తూ ఇద్దరు పట్టుబడ్డారని తెలిపారు. టెక్కలి మండలం భగవాన్‌పురం గ్రామానికి చెందిన వీరి వద్ద నుంచి ఒడిశాకు చెందిన ఫుల్ బాటిల్, ఐదు టిన్‌బీర్లు పట్టుబడ్డాయని తెలిపారు.

● శిథిలమైన స్లూయిజ్



తురకపేట నుంచి సరుబుజ్జిలి వెళ్లే పంచాయతీరాజ్ రహదారిలో తురకపేట వద్ద స్లూయిజ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. స్లూయిజ్‌పై తరచూ భారీ ఊక లారీలు ప్రయాణం చేయడం వల్ల పాడైనట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి స్లూయిజ్‌ను బాగుచేయాలని కోరుతున్నారు.

– సరుబుజ్జిలి

● ప్రమాదకరంగా..



సరుబుజ్జిలి మండలంలోని సవలాపురం జంక్షన్ వద్దగల ఆర్అండ్‌బీ బ్రిడ్జి ప్రమాదస్థితిలో దర్శనమిస్తుంది. ఇటీవల కాలంలో షళంత్రి కోమటి చెరువు వద్ద గల బ్రిడ్జి అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో సుమారు 3 గంటల సమయం ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– సరుబుజ్జిలి